


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




**4.89 లక్షల కోట్లు బుగ్గి**

అమెరికాకు భారీ నష్టాన్ని మిగిల్చిన కార్చిచ్చు › 7

ఐదుగురు పౌరుల మృతి

1.37 లక్షల మంది తరలింపు


శుక్రవారం FRIDAY 10.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 216 ‖ వెల (Price) రూ.6.50 | వైకుంఠ ఏకాదశి

శుక్రవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 5-58. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి ఉదయం 10-20 వరకు, తదుపరి ద్వాదశి. నక్షత్రం: కృత్తిక పగలు 1-45 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-54 నుంచి మర్నాడు ఉదయం 6-25 వరకు. రాహుకాలం: ఉదయం 11-00 నుంచి పగలు 12-23 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-03 నుంచి ఉదయం 9-47 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-45 నుంచి పగలు 1-30 వరకు. అమృతకాలం: ఉదయం 11-29 నుంచి పగలు 1-00 వరకు. ఉత్తరాషాఢ కార్తె రాత్రి 2-21 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# తప్పు చేయలేదు.. తలవంచేది లేదు

- అరపైసా అవినీతికీ నేను పాల్పడలేదు
- వంద కేసులు పెట్టినా పోరాటం ఆపను
- న్యాయ వ్యవస్థపై మాకు నమ్మకమున్నది





ఏసీబీ విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులనుద్దేశించి మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మహమూద్‌అలీ, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, నేతలు బాల్క సుమన్, చిరుమర్తి తదితరులు

- రేవంత్‌లా తుచ్ఛమైన పనులు చేయలేదు
- ఏసీబీ ప్రశ్నలకు పూర్తిగా సమాధానమిచ్చిన
- సీఎం రాసిచ్చిన ప్రశ్నలనే వాళ్లు అడిగిండ్రు
- మళ్లీ విచారణకు పిలిచినా వెళ్లేందుకు సిద్ధం
- ముఖ్యమంత్రి పైశాచికానందం కోసం.. నన్ను ఎలాగైనా జైలుకు పంపే ప్రయత్నం
- రేవంత్‌రెడ్డీ.. నీ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో చర్చ పెడదాం.. లైడిటెక్టర్ టెస్ట్ చేసుకుందాం
- అప్పుడు తేలుతుంది దొంగవు నువ్వో..నేనో!
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

హైదరాబాద్, జనవరి 9 (నమస్తేతెలంగాణ): ఈ ఒక్క కేసే కాదు వంద కేసులు పెట్టినా పోరాటం ఆపబోమని, ప్రతినిత్యం ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. 'ఫార్ములా ఈ-రేస్‌లో అరపైసా అవినీతి కూడా జరగలేదు.. నేను ఎలాంటి తప్పూ చేయలేదు.. ఎవరికీ తలవంచేది లేదు' అని స్పష్టంచేశారు. ఏసీబీ కార్యాలయంలో గురువారం విచారణకు వెళ్లేముందు, హాజరైన తర్వాత మీడియాతో, అనంతరం తెలంగాణ భవన్‌లో పెద్దసంఖ్యలో › 2వ పేజీలో

## రేస్ రద్దుతోనే ప్రభుత్వానికి నష్టం

- క్యాబినెట్ ఆమోదం లేకుండా రేస్‌ను సీఎం రద్దు చేయలేదా?
- రద్దుకు కారణమైన ఆయనను ఈ కేసులో ఎందుకు చేర్చలేదు?
- ఫైల్ మూమెంట్‌పై సీఎస్‌కు మీరెందుకు నోటీసులు ఇవ్వలేదు?
- విధానపరమైన నిర్ణయానికి మంత్రి హోదాలో సంతకం చేశా
- ఇందులో అరపైసా అవినీతి లేనప్పుడు ఎందుకోసం అక్రమ కేసు?
- ఎన్ని ప్రశ్నలైనా అడగండి.. ఎప్పుడైనా పిలవండి.. వస్తా.. జవాబిస్తా!
- ఏసీబీ విచారణాధికారులతో మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టీకరణ
- 7 గంటలు.. 82 ప్రశ్నలు.. సూటిగా సమాధానమిచ్చిన కేటీఆర్

# ఇసుక దోపిడీకి భారీ స్కెచ్!

- అధికారికంగా సర్కారుకు దక్కేది 1400 కోట్లుగా అంచనా..
- క్యూబిక్ మీటర్‌కు రూ.336.39 చెల్లింపుతో దోచుకునేది ఎంతో!?

## ఎప్పుడూ లేని డ్రెడ్జింగ్ విధానం అమలు

## గుజరాత్ కంపెనీకి కాంట్రాక్ట్ కట్టబెట్టే యత్నం

- 3 ప్రాజెక్టుల్లో అంచనాలేవీ లేకుండానే పూడికతీత!
- నిజంగా సిల్ట్ నిండిన ప్రాజెక్టులన్నింటినీ వదిలి ఇసుక ఉన్న ఎల్‌ఎండీ, ఎంఎండీ, కడెం పైనే కన్ను
- 20 ఏండ్లకు ఒప్పందం.. ఇప్పటికే టెండర్లకు ఆహ్వానం
- చక్రం తిప్పుతున్న కాంగ్రెస్ ముఖ్యనేత
- ఇటీవలి ఢిల్లీ భేటీలో నిర్ణయం మేరకు చర్యలు



నీటి ప్రాజెక్టుల్లో పూడికతీత మాటున ఇసుక దోపిడీకి ప్రభుత్వ పెద్దలు భారీ స్కెచ్ వేసినట్టు ఇరిగేషన్ వర్గాల్లో జోరుగా చర్చనడుస్తున్నది. రూ.వేలాది కోట్లు దోచుకునేందుకు తెరలేపారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన పార్టీ కీలక సమావేశంలో తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో ఓ గుజరాత్ కంపెనీకి రాష్ట్రంలో పూడికతీత కాంట్రాక్టును అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, ఈ మేరకు ఓ ముఖ్యనేత చక్రం తిప్పుతున్నారని సమాచారం. ఎలాంటి విధివిధానాలు ఖరారు కాకుండానే పూడికతీత కోసం 3 ప్రాజెక్టులను ఎంపిక చేయడంతోపాటు, ఏకంగా టెండర్లను ఆహ్వానించడం చర్చనీయాంశమైంది.

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): పూడికతీతకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా కడెం, లోయర్‌మానేరు, మిడ్‌మానేరు డ్యామ్‌లను ఎంపిక చేసింది. వీటిలో పేరుకుపోయిన పూడికను డ్రెడ్జింగ్ (నీళ్లు ఉండగానే పూడిక తీసి సారవు మట్టి, ఇసుక, సిల్ట్ వేరు చేయడం) విధానంలో తొలగించనున్నారు. కడెం ప్రాజెక్టులో 3.28 కోట్ల టన్నులు, రాజరాజేశ్వర జలాశయంలో 62 లక్షల టన్నులు, లోయర్ మానేరు డ్యామ్‌లో 33 లక్షల టన్నులు మొత్తంగా 4.23 కోట్ల టన్నుల పూడిక తీయాలని నిర్ణయించారు. వేరుచేసే ఇసుకకు సంబంధించి క్యూబిక్ మీటర్‌కు రూ.336.39 ధరగా నిర్ణయించారు. దీని ద్వారా రూ.1439.55 కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. పనుల అప్పగింతకు కరీంనగర్ ఎస్‌ఈ నోటిఫికేషన్ సైతం జారీ చేయగా 4వ తేదీ నుంచే టెండర్ల స్వీకరణ ప్రారంభమైంది. 20వ తేదీ › 5వ పేజీలో



# కక్ష రాజకీయాలతో పెట్టుబడులపై ప్రభావం

**ప్రభుత్వం చేయాల్సిన పని అది కాదు: జేడీ**

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): కక్షపూరిత రాజకీయాలు రాష్ట్ర పురోగతిపై ప్రత్యేకించి రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులపై తీవ్ర ప్రభావం చూపుతాయని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కక్ష రాజకీయాలు మంచిది కాదని హితవు పలికారు. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంపై తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ.. 'కక్షపూరితమైన చర్యల వల్ల రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులపై ప్రభావం పడుతుంది' అన్నారు. అలాంటి చర్యలతో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టే విషయంలో పారిశ్రామికవేత్తలు సంశయిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో కక్ష రాజకీయాలు కాకుండా చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వాలు చేయాల్సిన ముఖ్యమైన పని అదేనని అభిప్రాయపడ్డారు.

# 'ఇందిరమ్మ' బిల్లు మింగేశారని ఆత్మహత్యాయత్నం

- సెల్‌టవర్ ఎక్కిన పారిశుద్ధ్య కార్మికుడు
- 2012లో ఇల్లు మంజూరైనా నేటికీ రాని బిల్లు
- ఆయన బిల్లు వేరెవరికో చెల్లించినట్టు అధికారులు చెప్పడంతో ఆందోళన › 9

హైదరాబాద్‌కు జలగండం

# సుంకిశాల కృష్ణార్పణమేనా?

## కొత్త పైప్‌లైన్ ఏర్పాటుతో జలమండలిపై కొండంత భారం



- ఇప్పటికే సుంకిశాలపై రూ.1500 కోట్లకు పైగా వెచ్చించిన బోర్డు
- ఇప్పుడు పుట్టంగండి పైప్‌లైన్ ఏర్పాటు వ్యయం వెయ్యికోట్ల పైనే!
- ఇంత ఖర్చు చేసినా సాగర్‌లో 510 అడుగులకు నీరు తగ్గితే పాతకథే
- రెండింటిలో రోజూ ఏదో ఒకటి అలంకారప్రాయంగా ఉండాల్సిందే
- సుంకిశాల పూర్తిపై ఇప్పటికీ కార్యాచరణ ప్రకటించని నిర్మాణ సంస్థ

*పుట్టంగండి పైప్‌లైన్ ప్రతిపాదన సుంకిశాలకు ప్రత్యామ్నాయమా? రూ.2200 కోట్లకు పైగా ఖర్చు చేసిన సుంకిశాల అందుబాటులోకి వస్తే ఈ కొత్త పైప్‌లైన్ వ్యవస్థ అవసరమేముంటుంది? పైప్‌లైన్ వ్యవస్థతోనే కృష్ణాజలాలను సేకరిస్తే ఇక సుంకిశాలతో పనేముంటుంది? ఇప్పటికే రూ.1500 కోట్లకు పైగా ఖర్చు చేసిన సుంకిశాల పథకం కృష్ణార్పణమేనా? నిపుణుల సందేహాలకు సమాధానమిచ్చేవారేరి?*

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 9 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌కు కృష్ణా జలాలు సరఫరా చేసేందుకు బీఆర్‌ఎస్ హయాంలో చేపట్టిన సుంకిశాల ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వహిస్తున్నది. రెండు నెలల్లో పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామన్న ప్రభుత్వం నాలుగు నెలలైనా కనీసం మొదలుపెట్టలేదు. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు శాశ్వత ప్రత్యామ్నాయంగా నిలుస్తుందనుకున్న బృహత్తర ప్రాజెక్టు భవిష్యత్తుపై స్పష్టత ఇవ్వట్లేదు. ఇదే సమయంలో హైదరాబాద్ తాగునీటి సరఫరా వ్యవస్థలో పుట్టంగండి పైప్‌లైన్ ప్రతిపాదన కొత్తగా తెరమీదికి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సుంకిశాలపై జలమండలి అధికారులు రూపొందించిన కార్యాచరణ ప్రకారం వచ్చే ఫిబ్రవరిలో సుంకిశాల పథకం అందుబాటులోకి రావాలి. పంపుహౌస్‌లో రిటెయినింగ్ వాల్ కుప్పకూలిన నేపథ్యంలో ప్రభుత్వం చెప్పినట్టు రెండు నెలల కాలయాపన జరిగిందని అనుకున్నా ఏప్రిల్‌లో అందుబాటులోకి రావాలి. కానీ ఘటన జరిగి నాలుగు › 5వ పేజీలో









# పత్తి కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు › 6

సీసీఐ తీరుపై ఆగ్రహం.. చిట్యాలలో రాస్తారోకో

**అప్పుల బాధతో పౌల్ట్రీ రైతు ఆత్మహత్య** › 6

# శంభు సరిహద్దు వద్ద మరో రైతు ఆత్మహత్య

మూడు వారాల వ్యవధిలో ఇది రెండోది › 7

**ఫిబ్రవరి 24,25న దేశవ్యాప్త సమ్మె** › 7

బ్యాంకు ఉద్యోగుల హెచ్చరిక

**ఇల్లు సరిగా కట్టకపోతే బిల్డర్‌పై దావా వేయొచ్చు** › 7

ఢిల్లీ వినియోగదారుల కమిషన్ తీర్పు

**ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్** › 7

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు









రంగారెడ్డి జిల్లా కుర్మిద్దలో సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకుని నిలదీస్తున్న రైతులు

# గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు భూములియ్యం

- ఫార్మా కోసం అసైన్డ్ భూములు లాక్కున్నరు
- పట్టా భూములూ తీసుకుంటే బతికేదెట్లా?
- రంగారెడ్డి జిల్లాలో భూమి సర్వే అడ్డగింత
- కోర్టు స్టే ఇచ్చినా లెక్కచేయరా? అని నిలదీత
- గత్యంతరం లేక వెనుదిరిగిన సర్వే అధికారులు
- రహస్యంగా సర్వే చేశారని స్థానికుల ఆరోపణ

యాచారం, జనవరి 9: రంగారెడ్డి జిల్లా యాచారం సమీపంలో ప్రభుత్వం తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుపై రైతుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. భూములిచ్చే ప్రసక్తే లేదని సర్వేను అన్నదాతలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. ఇప్పటికే కడ్తాల్, › 3వ పేజీలో

# వేళాపాళా లేని షో హక్కుల ఉల్లంఘనే



- ప్రతి మనిషికి రాత్రిపూట నిద్ర ఉండితీరాలి
- ఒకేరోజు అనేక షోలు ఎందుకు ప్రదర్శించాలి
- అర్ధరాత్రి, అపరాత్రి షోలు వేయడం సరికాదు
- రెండు షోల మధ్య వ్యవధి పావుగంటేనా?
- గేమ్‌చేంజర్ సినిమా షోలపై హైకోర్టు వ్యాఖ్య
- స్పెషల్ షోలకు అనుమతిపై నేడు విచారణ

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): సినిమాలను తెల్లవారు జామున నాలుగు గంటలకు ప్రదర్శించేందుకు అనుమతి ఇవ్వడం మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని హైకోర్టు పేర్కొంది. ప్రతి మనిషికి రాత్రిపూట నిద్ర ఉండితీరాలని తెలిపింది. తెల్లవారుజామున సినిమాల ప్రదర్శనకు అనుమతిస్తే అర్ధరాత్రి లేచి వెళ్లే ప్రేక్షకుడి ఆరోగ్యం ఏం కావాలని ప్రశ్నించింది. పగలు నిద్రపోతే అది నిద్రపోయినట్టు కాదని, రాత్రివేళ నిద్ర ఉండి తీరాలని స్పష్టం చేసింది. పదహారేండ్లలోపు పిల్లలను తెల్లవారుజాము, అర్ధరాత్రి షోలకు అనుమతించడం › 3వ పేజీలో

# బీర్ల ధరల్లో 70% పన్నులే



- పేరుకుపోయిన టీజీబీసీఎల్ బకాయిలు
- అందుకే సరఫరా నిలిపివేయాలనుకున్నం
- మీడియాకు వెల్లడించిన యూబీఎల్ › 5